గ్రామ సభల ద్వారానే అర్హుల ఎంపిక

- సాగులో లేని భూములు గుర్తించాలి
- కలెక్టర్ ప్రావీణ్య
- పత్తిపాక, శాయంపేటలో సర్వే నమోదు పరిశీలన
- కేజీబీవీలో బాలికలతో కలిసి భోజనం

కస్తూర్బా విద్యాలయంలో బాలికలతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

శాయంపేట, జనవరి 20 : ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులకు గ్రామ సభల ద్వారానే అర్హుల ఎంపిక జరగాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జిల్లా మంత్రి ఆమోదంతోనే అర్హుల జాబితా ఫైనల్ అవుతుందని స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని పత్తిపాక గ్రామంలో జరుగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కమిటీ, అధికారులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం నుంచి అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి కొత్తగా దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. అనంతరం శాయంపేట జీపీని సందర్శించి సర్వే వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. సాగులో లేని భూములను గుర్తించాలని ఏఈవోను ఆదేశించారు. లే అవుట్ భూములు, వెంచర్లు, నాలాలు ఉంటే గుర్తించి వాటిని తొలగించి జాబితా తయారు చేయాలని సూచించారు. పట్టా పాస్ పుస్తకం ఉండి వ్యవసాయ భూములు కాని వాటిని పక్కాగా గుర్తించాలన్నారు. శాయంపేట మండలంలో న్యూశాయంపేటకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల జాబితా పేర్లు 105 వచ్చాయని, వాటిని తొలగించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనతో పాటు మీ సేవల్లో చేసిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుని డిజిటలైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డు లేని వారు గ్రామ సభల్లోనూ దరఖాస్తు ఇవ్వాలన్నారు. అనంతరం మాందారిపేట శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి వారితో మాట్లాడారు. గైర్హాజరైన ఉపాధ్యాయుల గురించి ఆరా తీశారు. మధ్యాహ్న భోజనంతో పాటటు వంట సామగ్రిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ, డీడబ్ల్యూవో జయంతి, డీపీవో రమాకాంత్, ఎంపీడీవో ఫణిచంద్ర, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీవో రంజిత్, ఏవో గంగాజమున, కస్తూర్బా ఎస్‌వో మాధవి ఉన్నారు. అలాగే రాజకీయ జోక్యం తగ్గించి అర్హులైన నిరుపేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఎస్‌ఎస్, దళిత సంఘాల నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. బీఎస్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ ఉన్నారు. అలాగే శాయంపేట, కొప్పులలోని వైన్‌షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. శాయంపేటలోని శ్రీలక్ష్మీ నరసింహ వైన్స్, కొప్పులలోని శ్రీసాయి వైన్స్ నిబంధనలు పాటించడం లేదన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి..

హనుమకొండ : గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వేడుకల నిర్వహణపై రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేడుకల సందర్భంగా విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్వో వైవీ గణేశ్, డీఆర్డీవో శ్రీను, ఆర్డీవోలు రమేశ్, నారాయణ పాల్గొన్నారు. అలాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు పథకాలకు సంబంధించి మంగళవారం నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలకు గ్రామసభల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. నాలుగు పథకాలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు జీపీల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. సభల్లో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. సభలోనే అర్హుల జాబితాను ప్రకటించాలన్నారు.

అర్హుల గర్తింపు కోసం వార్డు సభలు

పరకాల/కమలాపూర్/దామెర/వరంగల్, జనవరి 20 : సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించేందుకు ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు నూతన మున్సిపాలిటీ ఆవరణలో వార్డు సభలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుష్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం 5,6,7,8,18, 19,20 వార్డులకు చెందిన వార్డు సభలను నిర్వహిస్తామని, ఆయా వార్డుల ప్రజలు హాజరుకావాలన్నారు. కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తామని ఎంపీడీవో బాబు తెలిపారు. తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీవో రవి, ఏఈపీఆర్ మధు ఆధ్వర్యంలో నాలుగు బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దామెర మండలంలోని గ్రామ సభల నిర్వహణ తేదీలను ఖరారు చేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 21వ తేదీన ల్యాదెల్ల, ముస్త్యాలపల్లి, ఓగులాపురం, ఊరుగొండ, పసరగొండ, 22న దామెర, దమ్మన్నపేట, తక్కళ్లపహాడ్, వెంకటాపురం, 23న దుర్గంపేట, కోగిల్వాయి, సింగరాజుపల్లి, 24న పులుకుర్తి, సీతారాంపురం గ్రామాల్లో సభలు జరుగుతాయని తెలిపారు. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో 21 నుంచి 24వ తేదీ వరకు వార్డు సభలు నిర్వహిస్తామని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ల వారీగా సభల నిర్వహణకు అధికారులను నియమించినట్లు తెలిపారు.

కోర్టుకు హాజరుకాని వ్యక్తికి రిమాండ్

శాయంపేట, జనవరి 20 : నిందితుడు కోర్టుకు సరిగ్గా హాజరు కాకపోవడంతో కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు ఎస్సై పరమేశ్ సోమవారం తెలిపారు. దామెర మండలం పులుకుర్తి గ్రామానికి చెందిన దుబాసి రంజిత్ కొట్టుకున్న కేసులో వారెంట్‌గా ఉన్నట్లు తెలిపారు. అయితే అతడు కోర్టుకు హాజరుకావడం లేదని చెప్పారు. దీంతో కోర్టు రంజిత్‌కు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందన్నారు. మెజిస్ట్రేట్ రంజిత్‌కు ఈ నెల 28వ తేదీ వరకు రిమాండ్ విధించగా, అతడిని పరకాల సబ్‌జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్‌కు దేవకి ఎంపిక

దేవకిని అభినందిస్తున్న డీవైఎస్‌వో

హనుమకొండ చౌరస్తా, జనవరి 20 : కోల్‌కతాలో జరగనున్న అఖిల భారత పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) జిమ్నాస్టిక్స్ పోటీలకు కందికొండ దేవకి ఎంపికైనట్లు జిల్లా క్రీడలు యువజన అధికారి అశోక్‌కుమార్ తెలిపారు. జాతీయస్థాయి పోటీలు కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడియంలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు జరగనున్నట్లు చెప్పారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన దేవకిని డీవైఎస్‌వో పాటు హనుమకొండ ఎస్జీఎఫ్ కార్యదర్శి దస్రూనాయక్, జిమ్నాస్టిక్స్ కోచ్‌లు నరేందర్, క్రీడా శాఖ కోచ్‌లు శ్రీమాన్, ప్రశాంత్, అఫ్జల్, రాజు, బొడ్డు విష్ణు, నవీన్, జీవన్, ప్రభుదాస్, రమేశ్, శంకర్ అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555

NTW-326584

WANTED

★MEDICAL SHOP STAFF (Exp.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB Technicians (Exp.), OT-Technicians (Exp.) Required for Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. Cont: Time 12 to 2 PM.

NTW-467

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సమావేశంలో మాట్లాడుతున్న సుందర్‌రాజ్ యాదవ్

2న లక్ష మందితో రాజకీయ యుద్ధ భేరి

కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్

హనుమకొండ, జనవరి 20 : వచ్చే నెల 2న ఆర్ట్స్ కళాశాల మైదానంలో లక్ష మందితో రాజకీయ యుద్ధభేరి నిర్వహిస్తున్నట్లు కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. బీసీ గర్జన సభలో భాగంగా రెండో రోజు సైకిల్ యాత్ర మొదలుపెట్టిన ఎమ్మెల్సీ మల్లన్న సోమవారం హనుమకొండలోని టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్‌ను ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభకు దేశంలోని బీసీ సీఎంలు, మాజీ సీఎంలు హాజరవుతారని తెలిపారు. 30 ఏళ్ల నుంచి బీసీలకు అన్యాయం జరుగుతున్నదని, 2028 ఎన్నికల్లో బీసీ రాజ్యం రాబోతున్నదని తెలిపారు. వరంగల్‌లో జరిగే బీసీ గర్జనకు లక్షకు పైగా బీసీలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీం రాష్ట్ర అధ్యక్షుడు మాదం రజినీకుమార్ యాదవ్, షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, భాస్కర్ పాల్గొన్నారు.

నలుగురు మందుబాబులకు సమాజ సేవ శిక్ష

కాజీపేట, జనవరి 20 : పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి న్యాయమూర్తి సోమవారం రెండు రోజుల సమాజ సేవ శిక్ష విధించారు. కాజీపేట ట్రాఫిక్ సీఐ నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై కేసు నమోదు చేశారు. దేవర సది, ఆలకుంట్ల కుమారస్వామి, ఆలకుంట్ల మల్లేశ్, నర్రావుల రాకేశ్‌ను కోర్టు కానిస్టేబుల్ కుమార్ సోమవారం రెండో తరగతి కోర్టు న్యాయమూర్తి రాజశేఖర్‌రెడ్డి ఎదుట హాజరుపర్చగా, వారికి రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధించారన్నారు. నలుగురిని కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎదుట హాజరు పర్చినట్లు చెప్పారు.

ప్రజలకు అందుబాటులో తపాలా సేవలు

ఆత్మకూరు, జనవరి 20 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఉపవిభాగం పర్యవేక్షకుడు అనంతరామ్ నాయక్ కోరారు. సోమవారం ఆత్మకూరు తపాలా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోస్టాఫీస్‌లో డిపాజిట్లు చేస్తే వాణిజ్య బ్యాంకుల కంటే అధిక వడ్డీ వస్తుందని తెలిపారు. రూ.550తో రూ.10లక్షలు, రూ.750తో రూ.15లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందుబాటులోకి తెచ్చిందన్నారు. జీవిత బీమా, సుకన్య సమృద్ధి యోజన, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్స్, కిసాన్ వికాస్ పత్రం మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్, పబ్లిక్ ప్రావిడెంట్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఇలా వివిధ రకాల డిపాజిట్లు, మహిళలు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎస్‌పీఎంటీ కృష్ణ, శివకుమార్, సాంబయ్య పాల్గొన్నారు.

పెద్దపెండ్యాలలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ధర్మసాగర్, జనవరి 20 : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ.750కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం పెద్దపెండ్యాల గ్రామంలో రూ. 1.75కోట్లతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనతో పాటు రూ. 20లక్షలతో చేపట్టిన గౌడ కమ్యూనిటీ హాల్‌ను కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో కలిసి కడియం ప్రారంభించారు. అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.

20వెస్ట్5బి రైల్వే స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రైల్వే ఆర్పీఎఫ్ ఏఎస్‌సీ సుభాష్

క్రీడల్లో గెలుపోటములు సహజం

కాజీపేట, జనవరి 20 : క్రీడల్లో గెలుపోటములు సహజమని ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ సుభాష్ అన్నారు. కాజీపేట రైల్వే స్టేడియంలో క్రికెట్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి, రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ పెడరేషన్ జోనల్ కార్యదర్శి ఎస్‌ఆర్‌వీ రావు, రైల్వే ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, కోశాధికారి గిరిమిట్ల రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

హనుమకొండ చౌరస్తా, జనవరి 20 : డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఈ నెల 21న మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. డిపో పరిధిలోని జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలావరంగల్, హనుమకొండ, హసన్‌పర్తి, కమలాపూర్, వరంగల్ మండలాల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యం కోసం డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు 99592 26049కు ఫోన్ చేసి తమ విలువైన సూచనలు, సలహాలను అందించాలని డీఎం కోరారు.

హెచ్‌ఎంపై దాడి చేసిన వారిని శిక్షించాలి

హనుమకొండ చౌరస్తా : నిరసన తెలుపుతున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

కమలాపూర్/హనుమకొండ చౌరస్తా, జనవరి 20 : సంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై డిసెంబర్ 23న దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఉజ్జేతుల రాజు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భోజన విరామ సమయంలో హనుమకొండ మర్కజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుల చర్చల ద్వారా సమస్యను పరిష్కరించకుండా హెచ్‌ఎం రాములుతో విద్యార్థి కాళ్లు మొక్కించడం హేయమైన చర్య అన్నారు. హెచ్‌ఎం జీవీ రామారావు, టీచర్లు కరుణ, పద్మావతి, శ్రీనివాస్, రాజిరెడ్డి, బాలు, రమాదేవి, సమ్మిరెడ్డి, పద్మ, మనోహర్, విద్యాసాగర్ పాల్గొన్నారు. ఐనవోలు మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బీమళ్ల సారయ్య మాట్లాడుతూ.. హెచ్‌ఎంపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు, డీటీటీఎఫ్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మి, విజయ, ఆశ, స్రవంతి పాల్గొన్నారు.

గ్రీవెన్స్ వినతులు సత్వరమే పరిష్కరించాలి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ పోశాల పద్మ, కాలనీవాసులు

వరంగల్, జనవరి 20 : ప్రజల నుంచి స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రోడ్లు, డ్రైనేజీలు లాంటి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆక్రమణలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. తన డివిజన్ పరిధిలోని 1081 సర్వే నంబర్‌లోని సుమారు 570 గజాల ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తున్నారని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. దొంగ పత్రాలతో ఇంటి నంబర్ తీసుకున్నారని, బల్దియాకు చెందిన కోట్ల విలువైన స్థలాన్ని కాపాడాలని కోరారు. 41వ డివిజన్ శంభునిపేట ప్రాంతంలో డ్రైనేజీ, రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని కార్పొరేటర్ పోశాల పద్మ కమిషనర్‌ను కోరారు. 42వ డివిజన్ తెలంగాణ కాలనీలో కనీస వసతులు కల్పించాలని కాలనీ వాసులు విన్నవించారు. ప్రకాశ్‌రెడ్డిపేటలో ఏడాది క్రితం డ్రైనేజీ నిర్మించారని, మురుగు నీరు బయటికి వెళ్లేందుకు ఔట్‌లెట్ లేకపోవడంతో దుర్వాసన వస్తున్నదని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కేయూ సెకండ్ గేట్ మెయిన్ రోడ్డులోని మైసూర్ బేకరీ నుంచి వస్తున్న దుర్వాసన భరించలేక పోతున్నామని, వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు విన్నవించారు. న్యూ బస్టాండ్ కాలనీలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని కాలనీ వాసులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ.. గ్రీవెన్స్ వినతుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రీవెన్స్‌లో 77 వినతులు వచ్చాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి 30, ఇంజినీరింగ్ విభాగం 23, ప్రజారోగ్య విభాగం 7, పన్నుల విభాగం 11, తాగునీటి సరఫరా 2, హార్టికల్చర్ 1, సాధారణ విభాగం 1, ఎలక్ట్రికల్ 2 వినతులు వచ్చాయి. ఎస్‌ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, హెచ్‌వో రమేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్రరాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఎంహెచ్‌వో రాజేశ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

నయీంనగర్, జనవరి 20 : సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని కన్జ్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నేషనల్ సీనియర్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. సోమవారం ఎక్సైజ్ కాలనీలో జిల్లా వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి నెలా సైబర్ నేరగాళ్లు వినియోగదారుల నుంచి సుమారు రూ.200 కోట్లు దోచుకుంటున్నారన్నారు. న్యాయవాదులు మల్యాల మనోహర్, హైమావతి, శ్రీదేవి, సభ్యులు జ్యోత్స్న, సతీశ్, మంజుల, సుమన్ పాల్గొన్నారు.

'అపార్'ను వేగవంతం చేయాలి

శాయంపేట, జనవరి 20 : పాఠశాలల్లో అపార్ నమోదును వేగవంతం చేయాలని జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి బద్దం సుదర్శన్‌రెడ్డి అన్నారు. పెద్దకోడెపాక, శాయంపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నవోదయ పాఠశాలను సోమవారం సందర్శించారు. హెచ్‌ఎంలు బాధ్యతతో తప్పులు లేకుండా అపార్‌ను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో భిక్షపతి, హెచ్‌ఎంలు పృథ్వీ, సీఆర్పీ వంశీ పాల్గొన్నారు.

సుమన్‌కు నియామక పత్రం అందజేస్తున్న కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు నరేశ్

కేటీఆర్ సేన నియోజకవర్గ ఇన్‌చార్జిగా సుమన్

హసన్‌పర్తి, జనవరి 20 : కేటీఆర్ సేన వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా మండలంలోని చిర్ర సుమన్‌ను నియమించినట్లు వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్, జిల్లా అధ్యక్షుడు నరేశ్‌కు సుమన్ కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

హనుమకొండ, జనవరి 20 : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం నేపథ్యంలో వివిధ కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్డీవోలు నారాయణ, రమేశ్ రాథోడ్, జిల్లా ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాస్ కుమార్, డీఈవో వాసంతి, డీఐఈవో గోపాల్, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ అన్వేశ్, జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, తహసీల్దార్లు భావ్‌సింగ్, శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు రేషన్‌కార్డులు..

వేలేరు : అర్హులకు రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. వేలేరులో ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ కొమి, ఏవో లలిత, ఆర్‌ఐ సురేందర్, జీపీ సెక్రటరీ రవికుమార్, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత

హసన్‌పర్తి, జనవరి 20 : మండలంలోని ముచ్చర్ల జడ్పీ పాఠశాల విద్యార్థులకు బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం పరీక్ష ప్యాడ్లు, మెటీరియల్ అందజేశారు. పదో తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రంగనాథ్, పూర్వ విద్యార్థులు శ్రీధర్, రాజేశ్, కరుణాకర్, సతీశ్, శ్యాం పాల్గొన్నారు.

ప్రభుత్వ హైస్కూల్‌కు కుర్చీల బహూకరణ..

శాయంపేట : శాయంపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1973-74 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆ స్కూల్ హెచ్‌ఎం వనం వెంకటేశ్వరరావుకు ఎనిమిది కుర్చీలు బహూకరించారు. యెంగల భిక్షపతి, బొల్లోజు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రాయపర్తిలో పోలీస్ కళాజాత

నడికూడ, జనవరి 20 : రాయపర్తి గ్రామంలో సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ జాగృతి కళాబృందం ప్రదర్శన నిర్వహించింది. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు, స్త్రీలపై దాడుల నియంత్రణ, మత్తు పదార్థాలు, డయల్ 100 తదితర విషయాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎస్సై శివకృష్ణ పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

- విద్యార్హతలు బట్టి ప్రమోషన్ కల్పించాలి
- రిలే నిరాహార దీక్షలో విద్యుత్ ఆర్టిజన్లు

హనుమకొండ, జనవరి 20 : పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఐదు రోజుల రిలే నిరాహార దీక్షల్లో భాగంగా మొదటి రోజు సోమవారం ములుగు రోడ్డులోని వరంగల్ ట్రాన్స్‌కో జోనల్ కార్యాలయం ఎదుట ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యుత్ ఆర్టిజన్స్ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ సర్కిల్ జేఏసీ చైర్మన్ బండారి ఐలయ్య, కన్వీనర్ కందికొండ వెంకటేశ్ మాట్లాడుతూ.. 20, 30 ఏండ్లుగా ఉద్యోగం చేస్తూ సమస్యల సాధనకు అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు, యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ కార్మికులకు విద్యార్హతల ఆధారంగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం స్పందించేంతవరకు ఉద్యమం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుంకరి ప్రసాద్, దాసరి జయచందర్, రాజేశ్, ఆనంద్, సునీల్, శ్రీకాంత్, మల్లికార్జున్, విజయ్, పరశురాం, రమేశ్, సృజన, శ్రీలక్ష్మి, ఇందిర, శ్రీనివాస్, బాలాజీ, శంకర్, మధుప్రసాద్, రాజేందర్, రజినీకాంత్ పాల్గొన్నారు.

సీసీఎస్ పోలీసుల అదుపులో గొలుసు దొంగ?

సుబేదారి, జనవరి 20 : కమిషనరేట్ సీసీఎస్ పోలీసులు గొలుసు దొంగను అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారం కుమార్‌పల్లిలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళ మెడలో నుంచి 5తులాల బంగారు చైన్‌ను దుండగుడు తెంపుకెళ్లాడు. సమాచారం అందుకున్న సీసీఎస్ పోలీసులు సాయంత్రం దొంగను అదుపులోకి తీసుకొని విచారించి, చైన్ రికవరీ చేసినట్లు తెలిసింది. నిందితుడిపై గతంలో చోరీ కేసులు ఉన్నట్లు తెలిసింది.

అక్కంపేట పాఠశాలలో ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆత్మకూరు, జనవరి 20 : మండలంలోని అక్కంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 1999- 2000 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులు సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం (సిల్వర్ జూబ్లీ) ఘనంగా జరుపుకున్నారు. అనాటి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు రమేశ్, శోభరాణి, రవీందర్‌ను పూర్వ విద్యార్థులు గుర్రం వేణు, గోపు మల్లికార్జున్, నర్సిరెడ్డి, తోట రామకృష్ణ, గోని అశోక్ సత్కరించారు. 25 ఏండ్ల తర్వాత కలుసుకుని తన చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

విద్యార్థులూ కళాశాలకు రండి..

విద్యార్థిని కలిసి కాలేజీకి రావాలని కోరుతున్న అధ్యాపకులు

శాయంపేట, జనవరి 20 : శాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కొందరు విద్యార్థులు కళాశాలకు రెగ్యులర్‌గా హాజరు కావడం లేదు. ఈ క్రమంలో వారి ఇళ్లకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి కౌన్సెలింగ్ ఇచ్చారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో కళాశాలకు తప్పనిసరిగా రావాలని కోరారు. కళాశాలలో విద్యార్థుల కోసం చేపడుతున్న 40 రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు సునీల్‌కుమార్, హిమబిందు, వేణు, సౌజన్య పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

మహిళా కార్పొరేటర్ల క్రీడలను ప్రారంభించిన మేయర్

టగ్ ఆఫ్ వార్ పోటీలను ప్రారంభిస్తున్న మేయర్

వరంగల్, జనవరి 20 : కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా సాగుతున్నాయి. సోమవారం బల్దియా ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో మహిళా కార్పొరేటర్ల క్రీడాపోటీలను మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేటర్లతో పాటు ఉద్యోగులు, జర్నలిస్టులు, కాంట్రాక్టర్లకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మేయర్, కమిషనర్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్ క్రీడలు ఆడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అరుణకుమారి, శిభారాణి, పల్లం పద్మ, గుండు చందన, గుజ్జుల వసంత, రాధికారెడ్డి, తేజస్వీ, విజయశ్రీ రజాలీ, జక్కుల రజిత, దివ్వారాణి, జలగం అనిత, మానస, ఇమ్మడి లోహిత, టీపీవోలు రజిత, రోజారెడ్డి, సుమన పాల్గొన్నారు.



డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న కల్లు గీత కార్మిక సంఘం నేతలు

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ, జనవరి 20 : రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని, సేఫ్టీ మోకులు అందించాలని, 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమి కేటాయించాలని, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్వో వైవీ గణేశ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బుర్ర సుధాకర్, వల్లాల గంగాధర్, బత్తిని నాగరాజు, నరసయ్య, మెరుగు వీరస్వామి పాల్గొన్నారు.